వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హైకోర్టులో రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై విచారణ




తనపై భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులు కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచార సభలలో తనపై నిరాధార, అనుచిత ఆరోపణలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేయడంతో రేవంత్ రెడ్డిపై రెండు కేసులు నమోదయ్యాయి. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం కోర్టులో హాజరునుంచి ముఖ్యమంత్రికి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయడానికి గండ్ర వెంకటరమణారెడ్డి న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

- ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ
- కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. రేపు (ఫిబ్రవరి 20) ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు

మిగతా 2లో





# మంచి ఫలితాలు సాధించారు

## రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు

భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన

2లో



### ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు, 28న బడ్జెట్

- 23వ తేదీన మంత్రివర్గ సమావేశం
- 10 నుంచి 15 రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు
- మొదటి రోజు గవర్నర్ ప్రసంగం

# ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే

- ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

మిగతా 2లో





# త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

- సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి
- తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి
- సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్

త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల

మిగతా 2లో




## ఢిల్లీ ఏఐ సదస్సులో మోదీ సమక్షంలో... చేతులు కలపని ఇద్దరు సీఈవోలు

- మోదీతో పాటు ఒకే వేదికపై కనిపించిన ప్రపంచ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలు
- చేతులు కలుపుతూ ఫోటో దిగిన మోదీ, టెక్ లీడర్లు
- చేతులు కలపని శామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడెయ్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

- రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్
- ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ
- నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక
- గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్



2లో



2లో

## కవిత 'బీఆర్ఎస్' అనబోయి 'బీజేపీ' అన్నట్లుగా ఉంది

- కవిత పార్టీని స్థాపిస్తే భూస్థాపితమయ్యేది బీఆర్ఎస్ అన్న రామచందర్ రావు
- కవిత ఏ పార్టీ నుంచి ఓడిపోయారు, ఎవరి చేతిలో ఓడిపోయారో గుర్తుంచుకోవాలని వ్యాఖ్య
- కవిత పార్టీ స్థాపిస్తే తమకు ఏమీ కాదన్న రామచందర్ రావు

వాయిస్ టుడే

శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026

# కవిత 'బీఆర్ఎస్' అనబోయి 'బీజేపీ' అన్నట్లుగా ఉంది

మే నెల మొదటి వారంలో తమ పార్టీని ప్రకటిస్తామని తెలిపిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. తెలంగాణలో బీజేపీ భూస్థాపితం అవుతుందని చేసిన వ్యాఖ్యలపై ఆయన విమర్శలు గుప్పించారు. కవిత 'బీఆర్ఎస్' అనబోయి 'బీజేపీ' అన్నట్లుగా ఉంది ఆయన వ్యాఖ్యానించారు. ఆమె పొరపాటున తమ పార్టీ పేరును పేర్కొన్నట్లుగా ఉందని అన్నారు. కవిత పార్టీని స్థాపిస్తే భూస్థాపితం అయ్యేది బీఆర్ఎస్ తప్ప తమ పార్టీ కాదని ఆయన అన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో కవిత ఏ పార్టీ నుంచి ఓడిపోయారు, ఎవరి చేతిలో ఓడిపోయారో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ల శాతం పెరిగిందని రామచందర్ రావు అన్నారు. కాగా, ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శివాజీ దేశం కోసం, ధర్మం కోసం మొఘలులతో పోరాడారని అన్నారు. ఆయన తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు.

# ఢిల్లీ ఏఐ సదస్సులో మోదీ సమక్షంలో... చేతులు కలపని ఇద్దరు సీఈవోలు

'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఓపెన్ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్, ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ చేతులు కలపకపోవడంపై చర్చనీయాంశంగా మారింది. దీని ద్వారా వారి మధ్య ఉన్న స్పర్థలు మరోసారి బయటపడ్డాయని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతోన్న ఈ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అందరూ గ్రూప్ ఫొటో దిగారు. ఆ సమయంలో శామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడెయ్ పక్కపక్కనే నిల్చున్నారు. వీరు ప్రధాని నరేంద్ర మోదీకి పక్కనే ఎడమ వైపుకు నిలుచున్నారు. టెక్ లీడర్లంతా చేతులు కలిపినప్పటికీ, పక్కపక్కనే ఉన్న వీరు మాత్రం చేతులు కలపలేదు. ఇద్దరి మధ్య కొన్ని సంవత్సరాలుగా విభేదాలు ఉన్నాయి. డారియో అమోడెయ్, ఆయన సోదరుడు డానియెల్లా అమోడెయ్ ఇద్దరూ 'ఓపెన్ ఏఐ' సంస్థలో వైస్ ప్రెసిడెంట్స్ హోదాలో పనిచేశారు. శామ్ ఆల్ట్‌మన్ వారికి బాస్‌గా ఉన్నారు. అయితే ఆయన భద్రత కంటే వ్యాపారానికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపిస్తూ సోదరులిద్దరూ 'ఓపెన్ ఏఐ'ని వీడారు. 2021లో అమోడెయ్ 'ఆంత్రోపిక్'ను ప్రారంభించారు. దీంతో వారి మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి.

# త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తామని, కేంద్రంతోను కూడా సంప్రదిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. గతంలో 3 నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన వారికి జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలో అవసరమైన మేర నూటికి నూరు శాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించిందని తెలిపారు. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ ము కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించిందని వెల్లడించారు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ టీచర్ - స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉందని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నామని శుభవార్త చెప్పారు. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని, ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. ఒకవేళ ఈ బడ్జెట్‌లో కూడా హామీల అమలుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా 'మోసకారి కాంగ్రెస్'ను ప్రజల పక్షాన ఎక్కడికక్కడ నిలదీస్తాం అని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఇంకెంతమాత్రం ఓపికపట్టే స్థితిలో లేదని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని తన లేఖలో స్పష్టం చేశారు.

# ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే

"మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను



లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# ఇరాన్‌లో 2 వేల మంది మృతి!

దుబాయ్, జనవరి 13: ఇరాన్‌లో ఖమేనీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసనలు మరింత తీవ్రమయ్యాయి. నిరసనకారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఆందోళనల్లో 2 వేల మంది మరణించినట్టు స్వయంగా ప్రభుత్వమే అంగీకరించింది. మృతుల్లో పౌరులతో పాటు ప్రభుత్వ భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు, విధ్వంసకారుల చేతుల్లో ఈ మరణాలు సంభవించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సంఖ్యను విపక్షాల అనుకూల వెబ్‌సైట్ ఇరాన్ ఇంటర్నేషనల్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ భద్రతా దళాల చేతుల్లో 12 వేల మందికి పైగానే ఇరాన్ పౌరులు మరణించారని వెల్లడించింది. ఇది ఇరాన్ ఆధునిక చరిత్రలో అతి పెద్ద మారణ హోమంగా అభివర్ణించింది. ఇరాన్ ప్రభుత్వం సొంత భద్రతా సంస్థలు, ఇతర సంస్థల నుంచి అందిన సమాచారం మేరకు ఈ మృతుల సంఖ్యను పేర్కొన్నట్టు ఈ వెబ్‌సైట్ వెల్లడించింది. కాగా, ప్రస్తుతం దేశంలో ఇంటర్నెట్‌పై నిషేధం అమలువుతున్నందున పూర్తి సమాచారం అందడం లేదని, అందుకే మృతుల సంఖ్య స్పష్టంగా తెలియడం లేదని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాల వెనుక ఉగ్రవాదుల హస్తం ఉందని ఒక ఇరాన్ అధికారి తెలిపారు. అయితే ఏ ఉగ్రవాదులు వారిని



చంపారో ఆయన వివరించ లేదు. గత మూడేండ్లుగా అంతర్గతంగా ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న ఇరాన్ గత ఏడాది అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడి చేయడంతో మరింత కుదేలైంది. దీనికితోడు పాలకుల అణచివేత విధానాలు కూడా పౌరుల్లో తిరుగుబాటుకు దారితీసింది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికారంలో ఉన్న మతాధికారులు దేశంలోని నిరసనలు అణచివేయడానికి ద్వంద్వ విధానాలు అవలంబించారు. ఒక పక్క దేశంలో నెలకొన్న దుస్థితికి అమెరికా, ఇజ్రాయెల్ కారణమని ఆరోపిస్తూనే, కొందరు గుర్తు తెలియని ఉగ్రవాదులు ఆందోళనలను హైజాక్ చేశారని విమర్శిస్తున్నారు.

**అంతర్జాతీయ కాల్స్ పునరుద్ధరణ**

ఇరాన్‌లో ఆందోళనలతో దేశంలో కమ్యూనికేషన్ గురువారం నుంచి పూర్తిగా బంద్ అయిపోయింది. అయితే ఇంచుమించు ఐదు రోజు ల తర్వాత ఫోన్ సౌకర్యాన్ని పునరుద్ధరించారు. తమ మొబైల్ ఫోన్ల నుంచి మంగళవారం ఇంటర్నేషనల్ కాల్స్ చేసుకోవడానికి పౌరులకు కొన్ని నిబంధనలతో అవకాశం కల్పించారు. ఇంటర్నెట్, టెక్స్ మెసేజ్‌లపై విధించిన నిషేధం మాత్రం కొనసాగుతూనే ఉంది. దీంతో పలువురు ఇరాన్‌వాసులు అసోసియేటెడ్ ప్రెస్, ఇతర మాధ్యమాల వారితో మాట్లాడారు. అయితే వారికి తిరిగి కాల్ చేస్తే ఫోన్లు వెళ్లలేదని దుబాయ్‌లోని ఏపీ బ్యూరో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వర్గాలు తెలిపాయి.

ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగించాలని ఆ దేశ పౌరులకు పిలుపునిచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారికి సహాయం అందుతుందని హామీనిచ్చారు. 'ఇరాన్ దేశభక్తులారా, మీ నిరసనలు కొనసాగించండి.

# మంచి ఫలితాలు సాధించారు

:తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, నామా నాగేశ్వరరావు ఆయనను కలిశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితాలపై రాహుల్ గాంధీ, ఖర్గే అభినందించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామని అన్నారు. తెలంగాణకు పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజా తెలంగాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.

# ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు, 28న బడ్జెట్



త్వరలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 23వ తేదీన మంత్రివర్గ సమావేశం అనంతరం బడ్జెట్ సమావేశాల తేదీని ప్రకటించనున్నారు. పది నుంచి పదిహేను రోజుల పాటు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా మంత్రులు, అధికారులతో సమావేశమై ప్రతిపాదనలను స్వీకరించారు.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. రేపు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు. కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

# మంత్రుల అవినీతి, వారికి చెంచాగిరి చేస్తున్న ఐఏఎస్ అధికారుల జాబితా మా వద్ద ఉంది: బండి సంజయ్

తెలంగాణ కాంగ్రెస్ మంత్రుల అవినీతి చిట్టా తమ వద్ద ఉందని, ఇంకా బయటకు తీస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంత్రులు చేస్తున్న అవినీతి ఆధారాలను సేకరిస్తున్నామని, ఈ మంత్రులకు కొందరు ఐఏఎస్ అధికారులు చెంచాగిరి చేస్తున్నారని ఆరోపించారు. మంత్రులకు చెంచాగిరి చేస్తున్న అధికారులు వాళ్లు సంపాదించుకుంటూ, మంత్రులకు ఎలా కూడబెడుతున్నారో తమకు తెలుసని అన్నారు.ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు పంపించడానికే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉందని బండి సంజయ్ అన్నారు. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా విప్పుతామని హెచ్చరించారు. అవినీతికి సంబంధించి ఆడియో రికార్డులు తమ వద్ద ఉన్నాయని అన్నారు. 2029 నాటికి దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండదని జోస్యం చెప్పారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు చెంప చెళ్లుమనిపించామని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి అధికార కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కయిందని ఆరోపించారు. బీజేపీని అడ్డుకునేందుకు ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయని మండిపడ్డారు. తన మిత్ర పక్షం మజ్లిస్ కోసమే హైదరాబాద్‌ను ముఖ్యమంత్రి మూడు ముక్కలు చేశారని ఆరోపించారు.

# బహుజన చక్రవర్తి శివాజీ చరిత్ర వక్రీకరించడం సరైనది కాదు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి19 (వాయిస్ టుడే): బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ 396 జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద వారి భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ హాజరై మాట్లాడుతూ చత్రపతి శివాజీ కాలంలో అనేకమంది రాజులు ఉన్నప్పటికీ కేవలం శివాజీ నేడు దేశ ప్రజలందరూ కొనియాడడం వెనకాల శివాజీ సంక్షేమం దాగి ఉన్నదని కానీ నేడు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ శివాజీని హిందూ ప్రతినిధిగా కొలవడం వల్ల అసలు చరిత్ర మరుగున పడుతుందని కావున శివాజీ చరిత్రను వాస్తవాలతో ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం నేడు బహుజనులకు అందరికీ ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ ఒక బహుజన కులంలో పుట్టి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి రాజుగా పట్టాభిషేకం చేయడానికి పూనుకుంటే నాటి బ్రాహ్మణులు ఒక శూద్రుడు రాజ్యాన్ని ఏళ్లడాన్ని సహించని వారు పట్టాభిషేకం చేయకుండా అడ్డుకున్నారని అట్టి పరిస్థితుల్లో కొలకత్తా నుండి వచ్చినటువంటి బ్రాహ్మణుడు తన ఖాళీ బొట్టనివేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశాడని ఈ విధంగా నాడు బ్రాహ్మణ వర్గం శూద్రులను,బహుజనులను రాజులుగా నిరాకరించిందని అన్నారు. శివాజీ అన్ని మతాల వారిని సమానంగా చూసుకొని తన సైన్యంలో 30% ముస్లింలను నియమించుకొని సాయుధ గారాన్ని, అంగరక్షకులను ముస్లింలను నియమించుకుని పని చేశాడని అన్నారు. కానీ తన సొంత తల్లి తండ్రి వారి తరఫున ఉన్నటువంటి కులవర్గ సామంత రాజులు శివాజీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని దీన్ని బట్టి ఆనాడు శివాజీని వ్యతిరేకించింది సొంత మతస్తులు, కులస్తులే కానీ ముస్లింలు కాదని ఇటువంటి విషయాలను నేటి యువకులు తెలుసుకొని విద్వేషాన్ని తమ మెదడులో ఉంచుకోకుండా మతసామరస్య విలువను తెలుసుకోవాలని కోరారు. నాడు శివాజీ భూమి లేని రైతులకు భూమి పంచి రుణాలను ఇచ్చి ఆరు సంవత్సరాల వరకు ఎటువంటి పన్నులను విధించకుండా రైతు రాజ్యాన్ని నెలకొల్పితే శివాజీ వారసులుగా చెప్పుకుంటున్నటువంటి బిజెపి రైతులకు రుణాలు ఇవ్వకుండా పన్నుల పైన పన్నులు పెంచుకుంటూ రైతు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, శివాజీ తన రాజ్యంలో ఆడవారి పైన ఆకృత్యాలు చేసే వారి శిరస్సులను తీసివేస్తే నేడు ఆడవారి పైన అత్యాచారాలు చేసిన వారిని బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలకడం ఏ విధంగా వారు శివాజీ వారసులో చెప్పాల్సిందిగా ప్రశ్నించారు. శివాజీ చరిత్రను అందరూ చదివి ప్రజలకు తెలియజేస్తే బూర్జువా మతతత్వ రాజకీయాలు భూస్థాపితమై సమసమాజాన్ని కోరుకునే కమ్యూనిజం గెలుస్తుందని అన్నారు. శివాజీని ఒక ప్రాంతానికి మతానికి కులానికి పరిమితం చేయకుండా ఈ దేశంలో క్షుద్ర బహుజన వర్గాల రాజుగా ప్రచారం చేసి ఏ బ్రాహ్మణులైతే రాజ్యాధికారాన్ని నిరాకరించారు ఆ బ్రాహ్మణ వర్గానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఏసురత్నం, ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు నరహరి రాహుల్ సంజీవ్ భాస్కర్ జర్నలిస్ట్ నాయకులు రామస్వామి తొండ వెంకట్ సిపిఐ నాయకులు శ్రీనివాస్ సహదేవరెడ్డి, సంజీవ్, చారి,చంద్రయ్య, నర్సింహ కుమారస్వామి,నరసయ్య,ఇమామ్, దస్తగిరి, కృష్ణ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నాచారంలో సామ్రాట్ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నాచారం (వాయిస్ టుడే):హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మరియు దీయజూ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ వివాహవార్షికోత్సవం సందర్భంగా నాచారం పరిదిలోని సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పోతగాని సాయికిరణ్ గౌడ్, కీర్తి, కావ్య ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ భగవంతుని దివ్య ఆశీస్సులు కల్మషంలేని ఆ దివ్యాంగుల ఆశీస్సులు గోపాల్ గౌడ్ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ఉండాలనీ కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,రాజీ రెడ్డి,హన్మంత్ బిరాదర్, శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి,సురేందర్, ఉప్పలయ్య,వేణుగోపాల్, నర్సింహ గౌడ్, క్రాంతి కుమార్, సురేష్, మంజులవాణి, దీపిక మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మాదిగలకు రాజ్య సభ సీటు హామీ మరిచారా సీఎం రేవంత్ రెడ్డి?

### RPI (భీమ్ రావ్ అంబేద్కర్)పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

నాచారం (వాయిస్ టుడే):పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మూడు ఎంపీ సీట్లను మాదిగలకు ఇవ్వకుండా వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి రాజ్యసభ సీటు తప్పక మాదిగలకు ఇస్తామన్నా హామీ మరిచి తెలంగాణ రాష్ట్రలో ఖాళీ అవుతున్న రెండు సీట్లు ఒకటి ఉత్తరాభరతని చెందిన సుప్రీమ్ కోర్టు సీనియర్ లాయర్ అభిషేక్ మను సింగ్వికి మరోసారి ఇస్తున్నారని మరొక సీటును సుప్రీమ్ కోర్టు మాజీ న్యాయమూర్తి ఉప రాష్ట్ర పతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఇస్తున్నారన్న వార్తల నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని ౹ా×(భీమ్ రావ్ అంబేద్కర్)పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం తార్నాక లోని రాష్ట్ర కార్యాలయంలో జై భీమ్ సేన రాజ్యాంగాన్ని 6వ తరగతి నుండి ఉన్నత విద్యా వరకు పాఠ్యాంశంగా చేర్చాలని మార్చ్ 1 నుండి చేపట్టే రాధయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మత గ్రంధాల కంటే విప్లవాత్మకమైనదని దేశం లోని 145 కోట్ల మంది భారతీయులు తెలంగాణ ప్రజలు తప్పక తమ హక్కులు విధులు భాధ్యతలు రాజ్యాంగ ద్వారా తెలుసుకొని తమ హక్కులను కాపాడుకోవాలని అందుకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేరిస్తే ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక హక్కులను తెలుసుకోవడమే కాకుండా పరిరక్షించుకుంటాడని ఈ రథయాత్ర అందుకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలందరూ ఈ రథయాత్రలో పాల్గొని రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని పాఠ్యాంశంగా రాజ్యాంగాన్ని చేర్చాలని డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగించాలని ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్ సలహాదారులు ప్రభుదాస్ మహిళా నాయకురాలు ఇందిరా చంటి తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి19 (వాయిస్ టుడే) : నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ మరియు మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహరాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న హట్రిక్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి19 (వాయిస్ టుడే) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ గవర్నమెంట్ స్కూల్లోలో హరే కృష్ణా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత వైద్య శిబిరానికి కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ఉచితంగా నిర్వహించిన డెంటల్ పరీక్షలను ఆయన ప్రారంభించారు. కోలుకుల జగన్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉచిత డెంటల్ చికిత్స చేయడం చాలా సంతోషకరం అలాగే విద్యార్థులకు పంటి రక్షణకు అవగాహన చేసిన డాక్టర్ హరి అభినందనలు తెలియజేశారు ఈ లికార్యక్రమంలో.. స్కూల్ హెచ్ఎం . కిషన్ నాయక్ హరే కృష్ణ హాస్పిటల్ డాక్టర్స్. హరి డాక్టర్ గణేష్ . అనూష మౌనిక పూజిత మనోజ్ డాక్టర్ రాహుల్ నాయకులు భాను ప్రకాష్. సంతోష్ ప్రవీణ్ ఖయ్యూం సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి చంద్రకళ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 19ఫిబ్రవరి (వాయిస్ టుడే )యూసుఫ్ గూడ డివిజన్ శ్రీ కృష్ణ నగర్ పిల్లర్ నెంబర్ 1545 దగ్గర.. 12 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న త్రాగునీటి పైపులైను పనులను అలాగే 8 లక్షలతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ .. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల మౌలిక సదుపాయాలే మా పాలనకు ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు..బియూసుఫ్ గూడ డివిజన్ శ్రీ కృష్ణ నగర్‌లో త్రాగునీటి సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కారమవ్వాలన్న ఉద్దేశంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు..బిరూ.12 లక్షల వ్యయంతో నూతన త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలుతీసుకుంటున్నామన్నారు..బిఅలాగే రూ.8 లక్షలతో డ్రైనేజ్ పనులు పూర్తి చేసి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు..బిస్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు..ఆది లక్ష్మి..గాలయ్య కే.నాగేశ్వరావు .లీడర్ రామయ్య ..సంజయ్ గౌడ్ .. సంపత్ ..మల్లి ఖార్జున్ యాదవ్ ..మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంతో అభివృద్ధి చెందిన కాశీ పుణ్యక్షేత్రం

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

హైదరాబాద్ (వాయిస్ టుడే): సనాతన ధర్మాన్ని హిందూ సంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాశీ పుణ్యక్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. కాశీ క్షేత్రం ఎంతో అద్భుతంగా ఉందని చెప్పారు. కనువిని ఎరగని పద్ధతిలో అభివృద్ధి పరిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు తొమ్మిది రోజుల తీర్థయాత్రలో భాగంగా గణేష్ చారి తన కుటుంబ సభ్యులతో కలిసి కాశి విశ్వేశ్వరుని, అన్నపూర్ణాదేవి విశాలాక్షి, దుర్గ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీలోని రామకోడు ఏరియాలో తెలంగాణకు చెందిన కొంతమంది దాతలు సత్రాన్ని ఏర్పాటు చేశారని తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఈ సత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ ధరకే అన్ని వసతులతో కూడిన రూములు టిఫిన్ భోజనం సాయంత్రం టిఫిన్ సాంప్రదాయ పద్ధతిలో ఇవ్వడం ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండ రాములు, ప్రభావతి, ఓంకార చారి, సువర్ణ, కుందారం జయలక్ష్మి, చంద్రకళ, లావణ్య, విజయ పాల్గొన్నారు.



## బౌరంపేటలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### శివాజీ సేన యూత్ సభ్యులు వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ లో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ సేన సమితి సభ్యులు వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఒక దర్శనికుడు, యోధుడు-రాజు మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, హిందువి స్వరాజ్యం స్థాపించినందుకు ప్రసిద్ధి చెందాడు. తన ధైర్యం అద్భుతమైన గేరెల్లా వ్యూహాలు మరియు లౌకిక పరిపాలనకు ప్రసిద్ధి చెందిన ఆయన తన ప్రజలను రక్షించడానికి శక్తివంతమైన మొగల్ ఆదిల్ షాహి మరియు నిజాంశాయి రాజా వంశాలను ధిక్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, యువ నాయకులు విష్ణు యాదవ్, మరియు చత్రపతి శివాజీ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అల్పాహార ప్రియులకు సరికొత్త నూతన రుచుల "పరిమళం" పరిచయం చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి19(వాయిస్ టుడే): 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ గాయత్రి నగర్ లో మాధవ రెడ్డి, రోహిత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "పరిమళాస్" కిచెన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అల్పాహార ప్రియులకు సరికొత్త రుచులను అందజేస్తూ ఈ పరిమళాస్ కిచెన్ మంచి పేరుగడించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావుకు రాజ్యసభ అవకాశం కల్పించాలి

**- తెలంగాణ మున్నూరు కాపు మహాసభ విజ్ఞప్తి**




హైదరాబాద్ ; ఫిబ్రవరి 19(వాయిస్ టుడే ) కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు సేవలందిస్తున్న సీనియర్ నేత, బడుగు బలహీన వర్గాల గొంతుక, భీష్మపితామహుడిగా పేరుగాంచిన వి. హనుమంతరావును రాబోయే రాజ్యసభకు నామినేట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు మరియు కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతతో, నిబద్ధతతో పనిచేస్తూ ప్రతి ఎన్నికలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నేతగా వి. హనుమంతరావు గుర్తింపు పొందారని వారు పేర్కొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ చురుకుగా పాల్గొని పార్టీ విజయానికి శ్రమించారని వివరించారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమానికి హాజరై, కార్యకర్తలకు తన ప్రత్యేక యాస భాషతో ఉత్సాహాన్ని నింపుతూ ముందుండి నడిపించిన నాయకుడు వి.హెచ్ అని కొనియాడారు.



తన ఇంటికి వచ్చిన ప్రతి కార్యకర్తను, శ్రేయోభిలాషిని అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసే ప్రజానాయకుడిగా ఆయనకు విశేష గౌరవం ఉందని మహాసభ నాయకులు తెలిపారు. ముఖ్యంగా బ్యాక్వర్డ్ క్లాస్ సోదర సోదరీమణుల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా ఆయన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ, ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి, వి. హనుమంతరావుని రాజ్యసభకు ఎంపిక చేసి ఆయన అనుభవాన్ని దేశానికి ఉపయోగపడేలా చేయాలని మహాసభ నాయకులు విజ్ఞప్తి చేశారు. తొంభై ఐదు సంవత్సరాలుగా మున్నూరు కాపుల సేవలో ఉన్న తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ తరఫున ఈ డిమాండ్‌ను అధికారికంగా ప్రకటించినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, బడుగు బలహీన వర్గాల ఆశయాలను నెరవేర్చే దిశగా వి. హనుమంత రావుకు రాజ్యసభ అవకాశం కల్పిస్తారని మహాసభ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సంబరాలు

జూబ్లీహిల్స్ 19 ఫిబ్రవరి( వాయిస్ టుడే): శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినన్ని పునస్కరించుకొని గురువారం రోజున బొరబండ డివిజన్ భారత్ నగర్ లొగల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళలు అర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్.. ఈ కార్యక్రమంలో పాల్గోన్న మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసి ఉద్దీన్ సతీమణి హబీబా సుల్తానా.పాల్గున్నారు..



## శ్రద్ధ స్ఫూర్తి కాలేజ్‌లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

హైద్రాబాద్ (వాయిస్ టుడే):కీసర శ్రద్ధ జూనియర్ కాలేజ్, స్ఫూర్తి డిగ్రీ కాలేజ్ లో ఘనంగా అన్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు చిన్నారులు భరతనాట్యం వెస్టన్ డాన్సులతో స్టెప్పులు వేసి చూపర్లను అలరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఎండీ మదర్, నహీమా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, యమున, భాస్కర్, పుష్ప, సోమశేఖర్, రేణుకలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

**-- యువతకు జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్ పిలుపు**

కూకట్ పల్లి; ఫిబ్రవరి 19(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ గూడ్స్ షెడ్ రోడ్డు లోని పినాకిల్ క్యాంపస్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చత్రపతి ధర్మరక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమానికి తలసేమియా సికిల్ సెల్ సొసైటీ డైరెక్టర్ రత్నావళి, పినాకిని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ వై. శ్రీదేవి తదితరులు విచ్చేసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం నిర్వాహకులు ప్రేమ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, "రక్తదానం ప్రాణదానంతో సమానం. ఇది సాటి మనిషికి ఇచ్చే వెలకట్టలేని బహుమతి. ఒక రక్తదానం ద్వారా ముగ్గురు ప్రాణాలను రక్షించే అవకాశం ఉంటుంది. తలసేమియా, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరం. యువత దేశభక్తితో పాటు మానవతా దృక్పథంతో ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు, పండ్లు అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, బొగాది వెంకటేశ్వరరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్ తదితరులు, అలాగే చత్రపతి ధర్మరక్షణ సేన ఉపాధ్యక్షులు గాలి అనిత, తాండూర్ సునీత, తాండూర్ శ్రీనివాసరాజు, నాగేశ్వర్ గుప్తా, పవన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా విజయవంతంగా సాగింది.



## ఇంద్రేశంలో అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు : ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన.. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు బండి శంకర్, శివారెడ్డిలను ఘనంగా సన్మానించారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ప్రయోగాల రూపకల్పనపై కార్యశాల



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : 'జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20-21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు. జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్నవారు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. జేఎంపీ అకడమిక్-ఇండియా అధిపతి మురళీధరన్ ఆనందమూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంతమైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.



## పటాన్చెరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ భూపాల్ రెడ్డి కాలనీలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి 12వ వార్షికోత్సవంలో పాల్గొని అభయ అంజానేయ స్వామి ఆశీస్సులు పొందిన మాద్రి పృథ్వీరాజ్ ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జేపీ కాలనీ పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ భారీ ర్యాలీలో పాల్గొన్నారు. జెపి కాలనీ జిహెచ్ఎంసి డివిజన్ ఆల్విన్ కాలనీ మల్లన్న గుడి వద్ద హర్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ర్యాలీలో పాల్గొనడం జరిగింది. రామచంద్రపురం పరిధిలోని రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది.



## కుల-మత-ప్రాంతాలకు అతీతం శివాజీ తత్వం

**- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**

కూకట్ పల్లి; ఫిబ్రవరి 19(వాయిస్ టుడే ): కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశభక్తి, ధర్మ పరిరక్షణ, ప్రజా సంక్షేమం అనే మహత్తర సిద్ధాంతాలను ఆచరణలో చూపిన మహానేత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బాలానగర్‌కు చెందిన జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాలానగర్ చౌరస్తా వద్ద నూతనంగా ప్రతిష్టించిన శివాజీ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, శివాజీ అనంతర కాలంలో ధర్మ పరిరక్షణ కోసం జరిగిన అనేక పోరాటాలకు ఆయన స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిచారని కొనియాడారు. భారత చరిత్రలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ చేసిన ధైర్యసాహసాలు, వ్యూహాత్మక నాయకత్వం, ప్రజలపై ఉన్న అపారమైన ప్రేమ నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. దేశ సమైక్యత, స్వాభిమానానికి శివాజీ జీవితం శాశ్వత చిహ్నమని పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం నిర్వాహకులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను బండి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నేత పులి శివకుమార్ గౌడ్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, పుష్ప రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్, గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.బాలానగర్ చౌరస్తా వద్ద శివాజీ విగ్రహ ప్రతిష్టాపనతో ప్రాంతంలో జయంతి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



హైదరాబాద్, ఫిబ్రవరి 19: (వాయిస్ టుడే) : భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి అన్నారు. గురువారం లకిడికపూల్ లోని మీడియా పాయింట్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా, సూర్యారావు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్, ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు, డాక్టర్ జై పూర్ణచంద్రరావు ఐపీఎస్, మాజీ డిజిపి నేషనల్ కోఆర్డినేటర్, పూర్ణచంద్రరావు, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, సూర్యారావు తదితరులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని వణికించిన అపార ధైర్యసాహసాల వీరుడని కొనియాడారు. చరిత్ర ఆయనను కేవలం యుద్ధాల కోణంలో మాత్రమే చూస్తే శివాజీ ఒక వీరుడు, కానీ సామాజిక కోణంలో పరిశీలిస్తే ఆయన ఒక యుగపురుషుడు అని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం, రైతుల శ్రేయస్సు కోసం స్వరాజ్యాన్ని నిర్మించి, నేటి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా శివాజీ మహారాజ్‌ను ఆదర్శ పాలకుడిగా, అణగారిన వర్గాల విముక్తి ప్రదాతగా గౌరవించినట్లు గుర్తుచేశారు. మాజీ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని, బహుజన రాజ్యాధికార సాధనకు ఆయన స్ఫూర్తి అత్యవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల గౌరవ రక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన కృషి విశేషమని కొనియాడారు. సమన్వయకర్త సూర్యారావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆశయాలను యువత లోనికి తీసుకెళ్లడం సమాజం పట్ల మన బాధ్యత అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో ఆయన స్ఫూర్తి మార్గదర్శకమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని సామాజిక దృష్టికోణంలో ఆచరణలోకి తీసుకువచ్చి, సమానత్వ సమాజ నిర్మాణం దిశగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ట్యాంక్ బండ్ పై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే



హైదరాబాద్, ఫిబ్రవరి 19: వాయిస్ టుడే ట్యాంక్ బండ్ పై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శివసేన (యూబీటీ) పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గురువారం చిక్కడపల్లి శివాజీ మార్గ్ నుండి ప్రారంభమైన మహా ర్యాలీ నారాయణగూడ శివసేన పార్టీ కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగా కాషాయ జెండాను నారాయణగూడ లో శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ గౌటే ఎగరవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో శివసేన పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవ గుప్తా రాష్ట్ర అధికార ప్రతినిధి రాపాక మహేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వికాస్ వికాసింగ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నర్సింలు ఠాగూర్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వంశీధర్, నరేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు అనుదీప్, అక్షిత తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్‌లో టీఎక్స్ హాస్పిటల్స్ 5వ బ్రాంచ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి19: వాయిస్ టుడే : టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో తన 5వ బ్రాంచ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించి మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. నైతికత, నాణ్యత, ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. సంప్రదాయ హోమం, పూజలు వేడుకలతో హాస్పటల్ ప్రారంభమైంది. అనంతరం ప్రముఖ నటుడు బాబు మోహన్, ప్రముఖ నటి సంయుక్త మీనన్, నటుడు అఖిల్ ఉద్దేమరి రిబ్బన్ కట్ చేసి దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, ఆహ్వానిత అతిథులు, గౌరవనీయులు, హాజరయ్యారు. మియాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ మల్టీ-స్పెషాలిటీ సెంటర్ ఆధునిక వసతులు, అధునాతన నిర్ధారణ పరికరాలు, సిస్టమేటిక్ క్లినికల్ ప్రోటోకాల్స్‌తో రూపుదిద్దుకుంది.

## మేధస్సుకు పదును పెట్టాలా మండల సైన్స్ టాలెంట్ టెస్ట్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట ఫిబ్రవరి 19 జాతీయ సైన్స్ కార్యక్రమంలో భాగంగా ఎస్ పి ఎస్ టి ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర యాదగిరిగుట్టలో గురువారం రోజున నిర్వహించడం జరిగిందని ఎఫ్ పి ఎస్ టి మండల కన్వీనర్ చింతోజు శ్రవణ్ కుమార్ కో కన్వీనర్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 9 తరగతుల చదువుతున్న విద్యార్థులు తరగతికొకరు చొప్పున టెస్టులో పాల్గొనేటట్లు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల విద్యార్థి ని శ్రీమతి కె శరత్ యామిని మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి హేతువాద దృక్పథం పెంచటానికి ప్రపంచంతో పోటీపడేలా చేస్తూ దోహదపడతాయని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల కృషిని అభినందించారు .మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ మాసాయిపేట విద్యార్థులు ఎస్ కే ఇస్మాయిల్ ఎస్ కే అంబరీండ్లకు బహుమతులు అందజేయడం జరిగింది. గైడ్ టీచర్ మాధవి మేడం ను విద్యార్థులను అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన భూమిక నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కే శరత్యాన్ని సంతోష్ శ్రవణ్ కుమార్ ఎన్ ఉదయశ్రీ బి బాలరాజ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి బీబీ మాధవి సత్యపాల్ రెడ్డి పి వెంకటకృష్ణ వై నరేష్ సుదర్శన్ సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యాదాద్రిలో రెండవ రోజు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం మహోత్సవం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తివచనముతో ప్రారంభమై రెండవ రోజయిన ఈరోజు దేవాతాహ్వానము, ధ్వజారోహనము నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైన ఘటం ధ్వజారోహనము. ధ్వజస్తంభం అధిపతి అయిన గరుత్మంతుని తెల్లటి వస్త్రంపై పసుపు, కుంకుమ, గంధముతో గరుత్మంతుని చిత్రపటాన్ని వేసి అందులోనికి వేదమంత్రాలతో, మూర్తిమంత్రాలతో ఆవాహనము చేశారు ఆలయ అర్చకులు. గరుత్మంతుని ఆవాహనము చేసిన చిత్ర పటానికి ధ్వజస్తంభానికి కట్టి పసుపు, కుంకుమలతో చేసిన అన్నం ముద్దలను అరగింపుగా ఎగురవేసి నైవేద్యంగా సమర్పించి ముక్కోటి దేవతకు స్వామి వారి కళ్యాణ ఆహ్వానము గరుత్మంతుని ద్వారా అందచేశారు ఉపనిషత్తులలో శ్లోకాలతో, వేద పారాయనములతో అర్చకులు దేవతలను ఆహ్వానించారు. గరుత్మంతునికి నైవేద్యంగా సమర్పించిన అన్నం ముద్దలను భక్తులకు పంచి పెట్టారు. ఈ అన్నం ముద్దలను సంతానము లేనివారు తింటే సంతాన భాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. అన్నం ముద్దలకొరకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి విశేషంగా తరలివచ్చారు. అనంతరము శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచారు. మాడవీధుల్లో స్వామి వారి అలంకారా సేవ ఊరేగించారురు. బ్రహ్మోత్సవాల రెండో రోజు ధ్వజారోహనము పేరుతో గరుత్మంతునికి ప్రత్యేక పూజలు చేయడంతోపాటు, ముక్కోటి దేవతలను వేదమంత్రాలతో, ప్రత్యేక పూజలతో ఆహ్వానించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు....

## మన అధ్యక్షురాలు రమాదేవికి ఆత్మీయ సత్కారం



హైదరాబాద్, ఫిబ్రవరి 19: వాయిస్ టుడే మున్నూరుకాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (మన) నూతన అధ్యక్షురాలు ముడిచింతల రమాదేవి నగరానికి వచ్చిన సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు గోపిశెట్టి ప్రమోద్ నేతృత్వంలో సంఘం ప్రతినిధులు ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తర అమెరికాలో మున్నూరుకాపు సమాజ ఏకీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇమ్మిగ్రేషన్, మ్యాట్రిమోనీ, సంపద నిర్మాణం, వ్యవస్థాపకత, పెట్టుబడి రంగాల్లో సభ్యులకు సహాయ సహకారాలు, సలహాలు సూచనలు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. గత ఏడాది 60కి పైగా ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన వర్క్ షాప్ లకు మంచి స్పందన లభించిందని ఆమె పేర్కొన్నారు. మన సంస్కృతి పరిరక్షణలో భాగంగా సీతారామ కళ్యాణం, వనభోజనాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మన మాజీ అధ్యక్షుడు మాగంటి రమేష్, అనిల్ ముడిచింతల, ప్రొఫెసర్ సుంకరి రాంమూర్తి, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, పుంజాల అలేఖ్య, లయన్ ఆకుల రవీందర్ రావు, వైల శ్రీనివాస్ రావు, ఆకుల రామారావు, లవంగాల అనిల్ కుమార్, మంగళారపు లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు

- భారీ బైక్ ర్యాలీలో ధైర్యసాహసాలు యువతకు ఆదర్శం
- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్

కూకట్ పల్లి : ఫిబ్రవరి 19(వాయిస్ టుడే ) బాలానగర్ మండలంలోని ఐడిపిఎల్ ఇంద్రానగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రాంతమంతా జయజయధ్వానాలతో మార్మోగగా, యువత ఉత్సాహభరితంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల సందర్భంగా మల్లేష్ ఆధ్వర్యంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులకు బట్టలు, బూట్లు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో ఆనందం కనిపించగా నిర్వాహకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంతారావు, మండల అధ్యక్షుడు కిరణ్, కే. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అనిల్, నాగరాజు, విజయ్ ఆర్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు



## రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఘనంగా మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 19(వాయిస్ టుడే ) : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి కూకట్ పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా, వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రవెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థి నాయకుడు యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ జన హృదయనేత, డైనమిక్ లీడర్, మన ప్రియతమా నాయకులు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే పేదలంటే ప్రాణం ఇచ్చే నాయకుడు, పేదలకు ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడు లాగా అండగా ఉంటూ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలని తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నాడని అన్నారు. ఎవరికీ ఏ కష్టం రాకుండా బడుగు, బలహీన వర్గాల వారికి వెన్నంటే ఉంటూ వారి అవసరాలను తీర్చే గొప్ప నాయకుడు మాధవరం కృష్ణారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఆంజనేయులు, సత్తన్న, జగదీష్ గౌడ్, సంతోష్, రాజు, హరీష్, చందు, కిరణ్, విక్రమ్, సునీల్, దీపు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ వారసత్వాన్ని యువత అందిపుచ్చుకోవాలి

### భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 19: (వాయిస్ టుడే): మాతృభూమి పట్ల అచంచలమైన నిబద్ధతతో, రాజీపడని నైతిక విలువలతో భావితరాలకు శివాజీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావును భారతీయ మరాఠా మహాసంఘ్ ఘనంగా సత్కరించింది. శివాజీ విగ్రహానికి శ్రీనివాస్ గార్గే, ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు లు పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ వారసత్వాన్ని అందిపుచ్చుకుని దేశ నిర్మాణానికి సహకరించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యతను నెలకొల్పేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఈ ర్యాలీ ద్వారా శివాజీ భావజాలాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వం, ధైర్యం మరియు దార్శనిక నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. విఠల్ వాడి నుండి పురానాపుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పురానాపుల్ నుండి ర్యాలీ ప్రధాన ఊరేగింపులో చేరింది. సభ్యులు, మద్దతుదారులు ర్యాలీ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గార్గే, రాష్ట్ర అధ్యక్షుడు సుదేష్ పాటిల్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ లోఖండే, కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే, కోశాధికారి శ్రీమతి మనోజ్ మొగల్గిడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు పూనమ్ నోముల్వార్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సునీతా బిరాదార్, మహిళా మోర్చా కార్యదర్శి అశ్విని పతంగే, హైదరాబాద్ యువజన అధ్యక్షురాలు దత్తాత్రేయ బెన్నే, వివేక్ దాదా పాటిల్, దత్తా పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## PVYS ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మంచిర్యాల జిల్లా కేంద్రంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి: నీరటి రామ్ ప్రసాద్ పటేల్**



మంచిర్యాల, ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే) : భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిన మహానుభావుడు, హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని పటేల్ విద్యార్థి యువజన సంఘం (గ్రామ్) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ పాల్గొని మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాకుండా ఒక ఆలోచన, ఒక సంకల్పం, కోట్లాది యువతకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే "స్వరాజ్యం నా జన్మహక్కు" అనే నినాదంతో అన్యాయానికి ఎదురొడ్డి ధర్మాధారిత పాలనను స్థాపించిన మహావీరుడు శివాజీ అని కొనియాడారు. శివాజీ మహారాజ్ పరిపాలనలో స్త్రీలకు అత్యున్నత గౌరవం, ప్రజలకు సమాన న్యాయం, రాజ్యానికి భద్రత ప్రధాన ప్రాధాన్యతలుగా ఉండేవని తెలిపారు. సమర్థమైన నౌకాదళం, గెరిల్లా యుద్ధ విధానాలతో విదేశీ దండయాత్రలను తిప్పికొట్టిన తొలి భారతీయ రాజుల్లో ఆయన ఒకరని గుర్తుచేశారు. కోటల నిర్మాణం, పరిపాలనా సంస్కరణలు, ఆదాయ వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాల్లో ఆయన చూపిన దూరదృష్టి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం -- ఇవే నిజమైన శివాజీకి నివాళులని పేర్కొంటూ యువత ఆయన ఆశయాలను తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో శాశ్వతంగా శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత రాకేష్, విశాల్, నగేష్, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## గొల్లకురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

**తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్**

**జిఎంపిఎస్ 2026 డైరీ ఆవిష్కరణ**

తొర్రూరు, ఫిబ్రవరి 19 వాయిస్ టుడే : గొల్ల కురుమలు రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ ఆకాంక్షించారు. గురువారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) 2026 డైరీ ని సంఘం జిల్లా నాయకులతో కలిసి గురువారం రోజు వారి కార్యాలయంలో తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిఎంపిఎస్ డైరీ గొల్ల కురుమల ఐక్యతతో పాటు వారి అభివృద్ధికి, గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో దేశంలో యువత మొత్తం కూడా, మత్తుకు బానిసలు అవుతున్నారని, ప్రభుత్వం కొంత శ్రద్ధ వహించి యువకులు అందర్నీ అన్ని రంగాల్లో పోటీపడేలా శ్రద్ధ తీసుకోవాలని వారు సందర్భంగా కోరారు. యువత విద్యా ఉద్యోగ రంగాల్లో ముందుండాలని అన్నారు. రాష్ట్రంలో గొర్రెల మేకల పెంపకశీ వృత్తిని పెంచేలా కృషి చేయాలని, నిరుద్యోగ యువకులకు ఫామ్ సిస్టంలో గొర్రెల పెంపకాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వచ్చేలా, ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇచ్చేలా కృషి చేయాలని వారు అన్నారు. గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంగం అని వారు అన్నారు. గొల్ల కురుమ నిరుద్యోగ యువతి, యువకుల అభివృద్ధికి ఉపయోగపడేలా పోరాటాలను రూపకల్పన చేయాలని వారు సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్, నాయకులు బొమ్మన బోయిన వెంకన్న, బస్నబోయిన రాజేష్, జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, తండా హరీష్, నగరబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితులను ఆదుకోవడమే NSS ఫౌండేషన్ ఉద్దేశం

**యువత రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలి**

**రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు**



హనుమకొండ,వాయిస్ టుడే: తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో చీూా ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జయంతి మరియు దెంచనాల కివాన్ జన్మదినం సందర్భంగా గురువారం హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని చీూా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,న్యాయవాది వద్దిరాజు గణేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బాధితులకు పునర్జన్మను అందించవచ్చని తెలిపారు. తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని,ముఖ్యంగా వేసవి కాలంలో రక్త కొరత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన చీూా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్,బిళ్ళ రమణారెడ్డి, విశ్రాంత ఇంజనీర్ సత్యనారాయణ రావు,చీూా ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి సరిత నరేంద్ర,ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్, ఉపాధ్యక్షుడు కందికొండ వెంకటేష్, డైరెక్టర్ సవరం రంజిత,సభ్యులు మునిగంటి అమరేంద్ర చారి, అజయ్, రూపేష్, సురేష్, సందీప్, రాజేందర్, రవి నాయక్,రాజేష్ నాయక్,రెడ్ క్రాస్ సిబ్బంది మరియు రక్తదాతలు పాల్గొన్నారు.



## తొర్రూరు శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తొర్రూరు, ఫిబ్రవరి19 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో వేంచేసిఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం విశ్వక్సేన ఆరాధనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు, ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంత చార్యులు మాట్లాడుతూ కలౌ వెంకటనాయక అన్న సూక్తి ప్రకారం భక్తజన కల్పతరువు ఆ వెంకటేశ్వరుడే అనునది నిత్యసత్యమైన విషయమని అన్నారు ఆ వైకుంఠ నాథుడైన శ్రీమన్నారాయణ భక్తానుగ్రహణంకై శేషాచలంపై ఆవిర్భవించి భక్తుల ఆపదలను తీర్చుతూ సకల సంపదలను ప్రసాదించుచు సకల భూమండల జనులకు ఆరాధ్యుడు అయినాడని అన్నారు ఈ ప్రాంతంలో 24 సంవత్సరాల క్రితం స్వామివారు కొలువై ఉన్నారని అనుదినం భక్తుల కోరికలు తీర్చుతు కొంగుబంగారమై ఉన్నాడని స్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహింపబడుతున్నాయని అన్నారు. ఆలయ నిర్వాహకులు డాక్టర్ కుందేలు రాజేందర్ రెడ్డి వికాస తరంగిణి తొర్రూర్ కోఆర్డినేటర్ గీతారెడ్డి తో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో విశేష కార్యక్రమాలను భక్తుల సహకారంతో నిర్వహించబడుతున్నాయని ఈ సంవత్సరం కూడా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నేడు ధ్వజారోహణము సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణము దేవత ఆహ్వానము శనివారం ఉదయం కోట్నాలు సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవం కర్నూలు పండుగ నిర్వహించబడుతుందని ఆదివారం రోజున మహా పూర్ణాహుతి చక్రతీర్థము తదితర కార్యక్రమాలు నిర్వహించబడుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాసులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతారెడ్డి, మంజుల, శోభ అన్నపూర్ణ, ఇమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అరూరి రమేష్‌పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**2 వేల ఎకరాలు కబ్జా చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?**

**స్థాయి మరిచిపోయి విమర్శిస్తే కార్యకర్తలం ఊరుకోం**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న చౌకబారు పనులు మానుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాలుగా అధికారంలో మీరు మా నాయకుడు రెండు వేల ఎకరాల భూమిని కబ్జా చేస్తే మీరు దానిపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. మండలానికో గెస్ట్ హౌస్ అనే మీరు అవి ప్రజలకు అందుబాటులో ఉండేందు ఏర్పాటు చేసిన ప్రజా ఆఫీసులు అని..అట్టి ఆఫీసు లో సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సందర్భాలు మీకు తెలియదా? అని ప్రశ్నించారు. ఏదో అక్రమ మార్గాల్లో చైర్మన్లు అయ్యి ఇప్పుడు స్థాయి మరిచిపోయి మా నాయకులను విమర్శిస్తే కార్యకర్తలం ఊరుకోమని హెచ్చరిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోధుమలు మధుసూదన్,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,కౌన్సిలర్లు సిల్వర్ కుమార్ స్వామి,గుజ్జ వీరన్న,తుమ్మల అరుణ శ్రీధర్,బాణోతు జ్యోతి నవీన్,తుమ్మల యాకయ్య,మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్,మాజీ పట్టణాల ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,నాయకులు కొండేటి సంపత్,కొండేటి సుధాకర్, జన్ను.రాములు,గడ్డం.రాజు,ఎర్రం శ్రవణ్,కంచర్ల మహేష్,కన్నం కుమార్,గడ్డం కుమార్,గబ్బెట బాబు,కొండేటి సాయి తదితరులు పాల్గొన్నారు.



## నవ మహిళా సాధికార కేంద్రంలో మహిళలకు చెక్కుల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే) : నవ లిమిటెడ్ , పాల్వంచ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం ద్వారా రూ.87,641/-వచ్చిన నగదు చెక్కును వైస్ ప్రెసిడెంట్ ఢ కంపెనీ సెక్రటరీ వి. ఎస్. ఎన్. రాజు చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు నవ గ్రూప్, మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆముద విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో 21న పిటీఎం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 19 : నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి 21న తల్లిదండ్రుల సమావేశాలు పిటిఎం నిర్వహించాలని డిఈఓ భోజన్న గురువారం ఆదేశించారు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు భాష గణితం అంశాల్లో ఇంటి వద్ద ఎన్నో సహాయం చేయాలో తల్లిదండ్రులకు వివరించాలన్నారు ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను అధిక సంఖ్యలో ఆహ్వానించి నిర్దిత అంశాలపై చర్చించి విద్య ప్రమాణాలు మెరుగుదలకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డి ఈ ఓ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడి మృతి

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అల్లుడు**



కాజీపేట (వాయిస్ టుడే): కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన ఘటనలో విద్యుత్ ఘాతానికి గురై ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన కాజీపేటలోని దర్గాలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం దర్గా కాజీపేటకు చెందిన పొతరబోయిన శివకుమార్ (22) అనే యువకుడు తన స్నేహితులైన దినేష్ మరియు రోహిత్‌లతో కలిసి బుధవారం రాత్రి సుమారు 8:30గంటల సమయంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా దర్గా కాజీపేట బస్టాండ్ వద్ద జెండా ఎగురవేయడం కోసం ఇనుప జెండా స్తంభాన్ని నిలబెడుతుండగా అది ప్రమాదవశాత్తు పైన ఉన్న 11ఖ౦ హైటెన్షన్ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో ఒక్కసారిగా జెండా స్తంభానికి విద్యుత్ ప్రవహించడంతో శివకుమార్ మరియు దినేష్‌లు తీవ్రంగా షాక్‌కు గురయ్యారు. క్షతగాత్రులను స్నేహితులు మరియు స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా శివకుమార్ మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడిన దినేష్ ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు అని కాజీపేట ఎస్ఐ శివ కుమార్ తెలిపారు. మృతుని తండ్రి పొతరబోయిన నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**శివ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన విష్ణురెడ్డి**

విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణురెడ్డి దర్గా కాజీపేటలోని మృతుడు శివకుమార్ నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# మజ్దూర్ పోస్టులకు ఇంటర్నల్ ఉద్యోగులకు వ్రాత పరీక్ష



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) ఫిబ్రవరి 19 : ఏరియాలో శాంప్లింగ్ మజ్దూర్, డంప్ మెన్ / ట్రిప్ మెన్ డ జనరల్ అసిస్టెంట్ (హెమ్) పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్ష ప్రాక్టికల్ పరీక్ష కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న "02" శాంప్లింగ్ మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 104 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో 92 మంది ఈరోజు నిర్వహిస్తున్న వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది, అలాగే "03" డంప్ మెన్ / ట్రిప్ మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో గురువారం 09 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది "09" జనరల్ అసిస్టెంట్ (హెమ్- హెచ్ ఈ ఎం ఎం) పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో గురువారం (03) ముగ్గురు ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరుకావడమైనది.

ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో సంబంధిత విభాగాధిపతుల అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించు కోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నిర్వహిస్తున్న వ్రాత పరీక్ష ప్రాక్టికల్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు.

అలాగే జనరల్ అసిస్టెంట్ (హెమ్) ప్రాక్టికల్ టెస్ట్ కు వచ్చిన ఉద్యోగులకు బేస్ వర్క్ షాప్ వెంకటేష్ గని కోల్ మైన్స్ నందు డంపర్ వాహనం సంబంధిత హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ లకు సంబంధించి రక్షణ తో కూడిన పని తీరు ఎలా చేయాలో అని వారికి ప్రాక్టికల్ టెస్ట్ లో ప్రశ్నలు అడిగారు అలాగే హెచ్ ఇ ఎం ఎం యొక్క పనితీరు విధానాలపై ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు హెచ్ ఈ ఎం ఎం పనికి తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి తో పాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం( ఐఈడి) ఎన్ యోహన్, . వెంకటేశ్వర్లు, డివై ఎస్ఈ ఏ ఉపేందర్ బాబు, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డ ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ యు అభిలాష్, జి.వి.టి.సి కార్యాలయ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, , రాత పరీక్ష డ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి

### భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) ఫిబ్రవరి 19: జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల ఆధికారులతో గురువారం ఎస్పీ రోహిత్ రాజు భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు,విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు. బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం,వైద్య పరీక్షలను వేగవంతం చేయడం,మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో,అత్యాచార చట్టాలు,శిక్షల అమలు,భవిష్యత్ జీవితంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు,కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి.రాజేందర్, డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ,ఆర్ఎంఓ డా.చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్,డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, డీఈఓ నాగలక్ష్మి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్‌లైన్, సఖి, స్వధార్ సెంటర్లు,ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం,ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న గడ్డం శ్రీనివాస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 19: నిర్మల్ జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న గడ్డం శ్రీనివాస్ 26 జనవరి రోజున కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవలందించిన ప్రతి ఉద్యోగికి ఇలాంటి పురస్కారాలు అందుతాయని ఆయన అన్నారు. అలాగే ఈ అవార్డుతో ఉద్యోగ బాధ్యత ఇంకా పెరిగిందని గడ్డం శ్రీనివాస్ అన్నారు. అవార్డు అందుకున్న గడ్డం శ్రీనివాసును ఆయన అభిమానులు శాలువతో మీమంటవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి ప్రభాకర్, ఏ రాజేశ్వర్ బొడ్డు లక్ష్మణ్, కుంటోల్ల వెంకటస్వామి, పురుషోత్తం, బత్తుల రంజిత్, ఎస్ రాజన్న, డి రాములు, అంబకంటి ముత్తన్న, వసంత్, ఆర్ గంగన్న, దేవదానం, పులి రమేష్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డ్ కౌన్సిలర్ పూదరి వరప్రసాద్‌కు గీత కార్మిక సంఘం నాయకుల ఘన సన్మానం

### గౌడ బిడ్డ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైనందుకు అభినందనలు



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇటీవల జరిగిన పురపాలక సంఘం ఎన్నికలలో 11వ వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన పూదరి వరప్రసాద్ గౌడ్ ను హుస్నాబాద్ గీత కార్మిక సహకార సంఘం సొసైటీ వైస్ చైర్మన్ డైరెక్టర్స్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గీత కార్మిక సహకార సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు అంతేకాకుండా హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిలో తన పాత్ర పోషించాలని ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అంతేకాకుండా రాష్ట్రంలో అతిపెద్ద కమ్యూనిటీ అయిన గౌడన్న సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు హుస్నాబాద్ గీత కార్మిక సహకార సంఘం సమస్యలను కూడా ప్రభుత్వానికి తెలియజేసి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గీతకార్మిక సహకార సొసైటీ సంఘం ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డైరెక్టర్స్ ఇల్లందుల తిరుపతి పచ్చిమట్ల రాజయ్య గౌడ్ పెరుమండ్ల నర్సాగౌడ్ పూదరి సత్యనారాయణ గౌడ్ తాళ్లపల్లి మల్లేశం గౌడ్ వెంకటేశం గౌడ్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మధుర గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : మన హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు భారతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మధుర సర్పంచ్ నవీన్ గౌడ్ చత్రపతి శివాజీ యువసేన నాయకులు గురువారం నాడు హత్నూర మండలంలోని మధుర గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతి పురస్కరించుకొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మధుర సర్పంచ్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ శివాజీ దేశ పోరాట చరిత్రలో వీరుడిగా నిలిచిన బహుజన చక్రవర్తి అని ఆయన పేర్కొన్నారు చిన్ననాటి నుంచే భారతీయుల సమర్శృతికి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ధైర్యంగా పోరాటం చేసిన మహానుభావుడని ఆయన అన్నారు పాలన బహుజనుల హితం కోసం సాగిందని అందుకే ఆయనకు బహుజన చక్రవర్తిగా లభించిందని ఆయన తెలిపారు నేటి యువత శివాజీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను దౌర్జన్యాలపై పోరాటం చేసి బహుజనుల హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హత్నూర మండల చత్రపతి శివాజీ యువసేన మధుర గ్రామ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే) : కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: మున్సిపల్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 19 : నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలోని రూరల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అప్పల కావ్య వైస్ చైర్మన్ అప్పల గణేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులు ఉచిత వైద్య సేవలను సద్వియోగం చేసుకోవాలని సూచించారు స్థానికంగా ఉన్న వైద్యులు స్వచ్ఛంద సమస్యలు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు సహకరించాలని కోరారు వార్డు కౌన్సిలర్ సుమలత ఆధ్వర్యంలో ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అప్పల కావ్య వైస్ చైర్మన్ అప్పల గణేష్ వాట్ కౌన్సిలర్ రోగులు పాల్గొన్నారు.



## నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే ) ఫిబ్రవరి 19: హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలం మలక్ చించొలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సనాతన ధర్మం (హైందవ ధర్మ రక్షణకు) శివాజీ మహారాజ్ చేసిన సేవ చిరస్మరణీయం అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, నాయకులు అంబటి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కొరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి,తో పాటు మండల బీజేపీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గంగా మాతా సహిత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ మరియు చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగా సహిత శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా జరిగింది,గంగమ్మ ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకీ తీసుకవచ్చి, అలంకరించి బ్రహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం వేలాది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు. మున్సిపల్ చేర్మన్ కట్కశీ రవింధర్ ,వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి లు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తొపారపు రవింధర్, పోచయ్య ఉట్నూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునరపు మానస , తొపరపు ప్రశాంతి,వేముల మౌనిక రాకేష్ నాయక్ పురె శ్రీధర్ , పల్లి కొండ గంగాధర్, చెర్ల కొండాపూర్ సర్పంచ్ దేవుని రవి భుమేష్ ఆశాన్న,సురేష్ పాల్గొన్నారు.





## ఘన సన్మానం

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ అధ్యాపక సిబ్బంది ఇటీవల నూతనంగా ఎన్నికైన రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మరియు వైస్ చైర్మన్ తురగ. సౌజన్య- శ్రీధర్ రెడ్డి లను కళాశాల పక్షాన ఘనంగా సన్మానించారు కళాశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చౌడారపు శ్రీనివాస్ , రాజమౌళి ,దేవేందర్, రాజేంద్రప్రసాద్, గంగారెడ్డి,రహీం శ్రీనివాస్ , భీమయ్య పాల్గొన్నారు.




## ఎన్ ఎస్ ఎస్ శీతకాల ప్రత్యేక శిబిరంలో

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ మండలంలో ఇటిక్యాల గంగాదేవి పార్క్ లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు శ్రమదానం చేయడం చేశారు. పార్క్ ఆవరణలో సుమారు 15 నుండి 18 ఏళ్ల సంవత్సరాల నుండి ఉన్నటువంటి చెట్లను వివిధ ప్రాంతాల్లో తొలగించిన భారీ వృక్షాలను సేకరించి గ్రామంలోని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో తెచ్చి గంగాదేవి పార్కు లో నాటి తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటి ట్రాన్స్ లోకేషన్ పార్కును ఏర్పాటు చేసిన ఇటిక్యాల నివాసి సత్తయ్య ఇట్టి సందర్భంగా ప్రసంగిస్తు మొక్కలు నాటడం తో పాటు చెట్లను కాపాడుకోవడం అనేది ఒక్కరి బాధ్యత కాదు అందరు బాధ్యత గా తీసుకోవాలని వివరించారు. తదనంతరం శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ పీజీ కళాశాల కరీంనగర్, వృక్ష శాస్త్ర నిపుణులు డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతు మారిన కాలంలో రోడ్డు విస్తరణ చాలా కీలకమైనది ఈ క్రమంలో భారీ వృక్షాలను తొలగించాల్సి వస్తుంది వాటిని అలాగే పడేయకుండా మంచి శాస్త్రీయ పద్ధతిలో చెట్లకు ప్రాణం పోయడం గొప్ప విషయమని సత్తయ్య సేవలు అభినందనీయం అన్నారు విద్యార్థులు కూడ తమ యొక్క బాధ్యతగా చెట్లు పెట్టడం మరియు ఉన్న వాటిని కాపాడడం బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రాన్స్ లోకేషన్ పద్ధతి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ సాయి రెడ్డి విలేజ్ కమిటీ అధ్యక్షులు లింబాద్రి వార్డు సభ్యులు మాజీ ఎంపీపీ గంగారెడ్డి గ్రామ ప్రజలు ఎన్ ఎస్ ఎస్ పిఓ జె రాకేష్ కళాశాల పిడి సాయి చంద్ పాల్గొన్నారు.



## రంజాన్ పండుగ ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్ల విన్నపం**

**పట్టణ ప్రజల సౌకర్యార్థం**
**ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాల మేరకు వినతి పత్రం**

ఝరాసంగం (వాయిస్ టుడే): జహిరాబాద్ పట్టణంలో రాబోయే రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణ ప్రజలకు, ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌ను కలిశారు. ఎమ్మెల్యే మాణిక్ రావు గారి ఆదేశాల మేరకు ఈరోజు కమిషనర్ కార్యాలయంలో కౌన్సిలర్ల బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించింది. పారిశుద్ధ్యం: పట్టణంలోని అన్ని ప్రార్థన మందిరాలు (మసీదుల) వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి పరిశుభ్రంగా ఉంచాలి. విద్యుత్ దీపాలు: వీధి దీపాలు (స్ట్రీట్ లైట్లు) వెలిగేలా చూడాలి, అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయాలి.

రవాణా సౌకర్యం: దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి ఆటంకం లేకుండా చూడాలి.

త్రాగునీరు: పండుగ మాసంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతిరోజు త్రాగునీటిని సరఫరా చేయాలి.

భద్రతా చర్యలు: ఈద్గా వద్ద పండుగ రోజున తగు భద్రత మరియు సౌకర్యాలను కల్పించాలి. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ వార్డ్ కౌన్సిలర్. స్వప్న – ప్రవీణ్ కుమార్, ప్రేమలత శంకర్ రెడ్డి, పాండు ముదిరాజ్, గౌస్ఉద్దీన్ గోరి, తంజీమ్, విజయ రాజు,పర్వీన్ జహాన్ యాకూబ్, జహీద్, సుజిత విశ్వేశ్వర్, పర్వీన్ బేగం అబ్దుల్లా, మైనారిటీ నాయకులు హంజా తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు డ్యాం పరివాహక ప్రాంతాల్లో పెద్దపులి సంచారం

**రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారుల హెచ్చరిక**

కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే):మిడ్ మానేరు డ్యాం పరివాహక ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఆధారాలు ఉన్నాయని కావున రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ అటవీశాఖ రేంజ్ అధికారి గుడిమల్ల శ్రీనివాస్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పెద్దపులి రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సంచరిస్తుందని ఏ క్షణమైనా అది దిశ మార్చుకుని మన జిల్లా పరిధి గ్రామాల్లోకి ప్రవేశించ వచ్చని కావున రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.పెద్దపులి అడుగుజాడలు ఉన్నందున ఒక వారం రోజులు రైతులు పొలం పనులకు వీలైతే ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే చేసుకోవాలని,రాత్రి సమయాల్లో ఒంటరిగా పోలాల వద్దకు వెళ్లకూడదని అన్నారు.పశు వులను ఆరుబయట ఉంచకూడదన్నారు. ఎవరైనా పెద్దపులిని హతమార్చడానికి కరెంటు వైర్లను ఉప్యగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చత్రపతి శివాజీ,"స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు

**హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్**

**కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్**



కరీంనగర్, ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):చత్రపతి శివాజీ మహారాజ్, "స్వరాజ్యం"అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని,హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కొనియాడారు.కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒక మహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు.ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు,సైనిక వ్యూహరచన, పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు. దుర్భేద్యమైన కోటల నిర్మాణం,గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు.భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్



కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు."శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు.అది పాటించే విలువల్లో ఉంటుంది. నాయకత్వం అధికారంతో రాదు. అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది."స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల,స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలో జాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపిందన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం,కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు.ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ,శివాజీ యువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్ ,ఆదిత్య కిరణ్,అన్వేష్ , మనీ బిజెపి నాయకులు ప్రమోద్ రావు,సత్తిరెడ్డి,కొమరన్న,అనిల్ సదానందం,శివరాం,లుక్క విజయ్, రాజు,వెల్దండి మురళి సుధాకర్, వెంకటాద్రి ,సుభాష్,హరి దాస్ కుమార్,నరసయ్య మధుసూదన్, పరుశు రాం,రాజేశం,ప్రవీణ్,విష్ణు మహేష్,నరేష్,ధీరజ్ ,సతీష్ పాల్గొన్నారు.

## గత ప్రభుత్వాలను తలదన్నేలా అభివృద్ధి చేపట్టాలి మేయర్,కార్పోరేటర్లకు ఘన సన్మానం



కరీంనగర్,ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):గత ప్రభుత్వాల తలాదన్నేలా కరీంనగర్ నగరపాలక సంస్థను అభివృద్ధి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, 46వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్,49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం.లక్ష్మి ప్రకాష్ ను శాలువా,తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో నిధులు మరలించారని అన్నారు.ఈ నూతన కార్యవర్గంలో నగరపాలక సంస్థ అభివృద్ధి దిశగా కొనసాగించాలని,బీసీ సంక్షేమ సంఘం భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరాము అని అన్నారు.అన్ని డివిజన్ లో గెలుపొందిన కార్పొరేటర్లు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్,సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఇండిపెండెంట్ కార్పొరేటర్ బీజేపీలో చేరిక

కరీంనగర్,ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):10వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్,ప్రముఖ విద్యావేత్త సౌగాని కొమురయ్య హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.



## డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ బండికి వెన్నతో పెట్టిన విద్య

**బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం పెట్టుకుని కాంగ్రెస్ పై నిందలా**

**బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలి**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):డైవర్ట్ పాలిటిక్స్,డ్రామా పాలిటిక్స్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వెన్న తో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ మరియు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్,వరాల నర్సింగం, పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి లతో కలిసి ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం చేసుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మా సందాన మేము కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండిపెండెంట్ లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ ప్రజలు బీజేపీ ఎంపి ని బీజేపీ ఎమ్మెల్సీని బీజేపీ మేయర్ ను గెలిపించారని ఇప్పటివరకు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదని ఇప్పటికైనా మొన్న కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వాటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధితో పని చేస్తుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరస్తుందని ఇంకా మిగిలిపోయిన పథకాలు అమలు చేస్తామని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మీ చిత్తశుద్ధిని ప్రదర్శించమని నరేందర్ రెడ్డి కోరారు. ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండిచాంద్, ఎండి లయక్,ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, వీర దేవేందర్, బషీర్, భారీ,కీర్తి కుమార్,హనీఫ్,ఫజల్, జమీల్, యోనా,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్)**

**ఆరే కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు**





జమ్మికుంట ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే): హిందూ సామ్రాజ్య స్థాపకుడు ప్రతి స్త్రీని తన తల్లిగా భావించి మాతృ మూర్తి పట్ల గల అభిమానాన్ని సమాజానికి తెలియజేసిన మహాపురుషుడు శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి టెంకాయ కొట్టి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ 390 పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహాయోధుడు అని, శౌర్యం పరాక్రమం, ధర్మ పాలనకు చత్రపతి శివాజీ మహారాజ్ చిహ్నం అన్నారు. జిల్లా అధ్యక్షులు రామారావు వచ్చినటువంటి ప్రముఖులకు శాలువాతో సన్మానం చేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, ఇంగిలే ప్రభాకర్ రావు, బాబురావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు దాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పర స్త్రీల పట్ల శివాజీ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం ర్యాలీగా వచ్చిన పసునూటి శివ ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్ కొలకాని రాజకుమారి- రాజు కొలుగూరి సురేష్ కుడితాది తిరుపతి ప్రముఖులు అందరూ చత్రపతి యొక్క యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు అందరం కలిసి కట్టుగా ఉండి ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరారు మొట్టమొదటిసారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్, సలీం శ్రీకాంత్,తిరుపతి,వెంకటేష్ వినయ్, రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు యువత పెద్ద సంఖ్యలో,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు రావాలి

### మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



కరీంనగర్,ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీకి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని,మేము మా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాజీనామా చేసి ఎన్నికల క్షేత్రంలో నిలబెడతామని ప్రజాక్షేత్రంలో ఎవరు గెలుస్తారో తేల్చుకుందాం అని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారు మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి మేయర్ పీఠం దక్కించుకుందని, మాయ మాటలు చెప్పి గద్దెనెక్కడం కాదు నగరాన్ని అభివృద్ధి చేయాలని, నగరాన్ని శాంతియుతంగా ఉండేలా కృషి చేయాలని అబద్దాలను మాని నగరాన్ని అభివృద్ధి చేస్తుందనే ఆశిస్తున్నామన్నారు.గత మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని ఘంటాపతంగా చెప్పగలమన్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందని,ఈ విషయమై ఎవరితోనైనా చర్చకు సిద్ధమైన అన్నారు.పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన పొలిటికల్ రిటైర్మెంట్ అయిన వ్యక్తి గుగ్గిలపు రమేష్ నగరపాలక సంస్థలో మేయర్ డిప్యూటీ మేయర్ పదవి తనకు రాలేదని అసహనానికి గురై,ఎవరిని ఏమనాలో తెలియక గంగుల కమలాకర్ పై విమర్శలు చేశారని, గుగ్గిళ్ళపు రమేష్ అనే వ్యక్తి ప్రజలకు తెలిశాడంటే అది గంగుల కమలాకర్ పెట్టిన బిక్ష అన్నారు.ఒక కార్పొరేటర్ గా గెలుస్తున్నావంటే దానికి కారణం గంగుల కమలాకర్ అన్న విషయం ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు.నువ్వే ఒక పెద్ద గుట్కా మాఫియా వ్యక్తి అని,అందుకే నీకు మేయర్ కానీ డిప్యూటీ మేయర్ కానీ పదవి బిజెపి పార్టీ కట్టబెట్టలేదనే విషయాన్ని నువ్వు గుర్తెరగాలన్నారు. గంగుల కమలాకర్ ద్వారానే నగర అభివృద్ధి జరిగిందని జరుగుతుందని పేర్కొన్నారు.రానున్న ఎన్నికలతో పాటు, మరోమారు కూడా గంగుల కమలాకర్ విజయం సాధిస్తారని తెలిపారు.రాష్ట్రాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థి నాయకులుగా మాకు ప్రశ్నించే హక్కుతో మాట్లాడుతున్నామన్నారు బిజెపి పార్టీ పాలకవర్గం ఏర్పడి రెండు రోజులైనా కాలేదని,అప్పుడే విధ్వంసకర మాటలు బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయడమేంటని ప్రశ్నించారు. విధ్వంసకర పాలనను సాగనీయమని,ఎప్పటికప్పుడు అడ్డుకుంటామని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నగరం అభివృద్ధి చెందలేదని పలికే వ్యక్తులు అప్పుడు మా పార్టీలో ఉన్న మేయర్ సునీల్ రావు తమ పార్టీలో చేర్చుకొని డిప్యూటీ మేయర్ పదవి కట్టబెట్టారని,మరి అప్పుడు జరగని అభివృద్ధి ఇప్పుడేం జరుగుతుందని బిజెపి పార్టీ నాయకులనుప్రశ్నించారు. గంగుల కమలాకర్ తయారుచేసిన నాయకులే గంగుల దగ్గర ఉన్నప్పుడు అన్ని రకాల అభివృద్ధి చెంది,తనను వదిలేసి వెళ్లి వేరే పార్టీల నాయకుల కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు.కరీంనగర్లో గంగులను అడ్డుకునే దమ్ముందా అని అన్ని పార్టీలకు సవాల్ విసిరారు.కరీంనగర్ నగర అభివృద్ధిపై ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుగా గంగుల కమలాకర్ ప్రజల మధ్యలో ఉంటారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం కేసీఆర్ ను కాని కెటీఆర్ ను గంగుల కమలాకర్ ను గాని,వినోద్ కుమార్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకునేది లేదని, విమర్శించిన వారి ఇళ్లపై దాడులు చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ లో కాంగ్రెస్ కతం అయిపోయిందని, బిజెపి అబద్దపు హామీలతో గద్దెనెక్కిందని విమర్శించారు. కరీంనగర్ నగర అభివృద్ధి కుంటు పడితే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ పార్టీ సైనికులుగా పోరాడుతామని హెచ్చరించారు.ఇంకొకసారి గంగులను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు,శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షులు చుక్క శ్రీనివాస్,ఆరే రవి గౌడ్, అనుబంధ సంఘాల నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ,దీకొండ కులదీప్ వర్మ,బొంకూరి మోహన్,గంగాధర చందు,బొనకుర్తి సాయి,వడ్లకొండ పర్శరాం,గుర్రం మహేందర్, సొన్నాయిల దినేష్ ,అన్వేష్,విక్రమ్ పాల్గొన్నారు.



## జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 19(వాయిస్ టుడే):మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు,హిందుత్వమే నినాదంగా,స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు,భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య,అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ,ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్,కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి,కార్యదర్శులుగా చిందం అంజి,జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్,ఎలుక మురళి, కోశాధికారిగా వంగల మధు, సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్,దామోదరాచారి, దురిశెట్టి మురళి,నేదునూరప్రదీప్, ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర ,దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్,కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రదమంగా ఏర్పాటు చేసిన శివాజీ సేనలో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ,శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య,శివాజీ సేన బాధ్యులు కొత్తూరి శ్రీనివాస్,కన్నం సాయి కృష్ణ, కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ ,కురుక్కల స్వామి,వంగల మధు, దామోదరాచారి,బూట్లకర్ణాకర్, వెంకటరమణ,బొంతల కళ్యాణ్ చంద్ర పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి**

**ఓగులాపూర్, కొండాపూర్ గ్రామాల్లో మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన**

**ఒక్కో భవనానికి రూ.10 లక్షల మంజూరు**



చిగురుమామిడి, ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే): మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్, కొండాపూర్ గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న మహిళా సంఘ భవనాలకు ఆయన గ్రామ సర్పంచులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సంఘటిత శక్తిగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనాల లేమితో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఈజీఎస్ నిధుల ద్వారా ఒక్కో మహిళా సంఘ భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కొండాపూర్ గ్రామంలో రెండు మహిళా సంఘ భవనాలు, ఓగులాపూర్ గ్రామంలో ఒక మహిళా సంఘ భవనానికి భూమిపూజ నిర్వహించగా, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి మహిళల వినియోగానికి అందుబాటులోకి తేవాలని చైర్మన్ సూచించారు. గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన స్టీల్ బ్యాంక్ కార్యక్రమాన్ని మహిళలు సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో నిర్మించబడే వీవో భవనాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థిక స్వావలంబనకు వేదికలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సంఘ భవనాలను మంజూరు చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్‌కుమార్ గౌడ్, సర్పంచులు గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఐకేపీ ప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, వీఓఏలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశ్చిమ వరంగల్‌లో మిన్నంటిన శివాజీ జయంతి ఉత్సవాలు

**ఎమ్మెల్యే నాయిని అలుడు విష్ణురెడ్డి ఆధ్వర్యంలో భారీ 'వీర శివాజీ యాత్ర'**

**వెయ్యి స్తంభాల గుడి నుంచి అదాలత్ వరకు బైక్ ర్యాలీ**

**మతాలకు అతీతంగా పాల్గొన్న యువకులు**

**విష్ణురెడ్డి పర్యవేక్షణలో ఆద్యంతం ఉత్సాహభరితం..**



హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన "వీర శివాజీ యాత్ర"కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. చారిత్రక ప్రసిద్ధి గాంచిన వేయి స్తంభాల దేవాలయం వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ అదాలత్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుంది. ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అల్లుడు విష్ణురెడ్డి మాట్లాడుతూ భారతీయ చరిత్రలో శివాజీ మహారాజ్ ఒక ధ్రువతార అని..ఆయన స్థాపించిన స్వరాజ్య పరిపాలన కనబరిచిన దేశభక్తి నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు. యువత శివాజీ పరాక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరిగిన ఈ యాత్ర సర్వమత సమ్మేళనంగా నిలిచింది. అన్ని మతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయడం విశేషంగా నిలిచింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణురెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, వేలాది మంది యువకులు పాల్గొన్నారు.



## పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు

### మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,ఫిబ్రవరి 19(వాయిస్ టుడే): అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని, బాల బాలికలకు, గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు,గర్భిణీలు,పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం,ముందస్తు విద్య,ఆరోగ్య తనిఖీలు,టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు.ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారంతో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం,కోడిగుడ్లను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు.ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు,పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఎస్‌బీఐ లైఫ్ రూ. 3.25 లక్షల బీమా చెక్కు పంపిణీ



వీణవంక ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే) : వీణవంక మండలంలోని, కోర్కల్ గ్రామానికి చెందిన బుడిగే లింగమ్మ కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా నిలిచింది. గత మూడు సంవత్సరాల క్రితం లింగమ్మ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 'స్మార్ట్ బచత్ ప్లాన్' కింద ఏటా రూ. 15,000 చెల్లించేలా పాలసీ తీసుకున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆమె పాము కాటుకు గురై అకాల మరణం చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ముందుకు వచ్చి, మృతురాలి భర్త బుడిగే కొమురయ్యకు రూ. 3.25 లక్షల విలువైన బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు తన చేతుల మీదుగా ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపద సమయంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని పేర్కొన్నారు.

## ఏప్రిల్‌లో ఖాళీ కానున్న 2 రాజ్యసభ స్థానాలు బీసీలకే కేటాయించాలి: పొలాస నరేందర్

**మంత్రి వర్గ విస్తరణలో మిగిలిన 2 పదవులు కూడా బీసీలకే ఇవ్వాలి**

**-- బీసీ సాధికారిత సంఘం డిమాండ్**



వేములవాడ (వాయిస్ టుడే): త్వరలో తెలంగాణకు చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఖాళీ కానున్న రెండు స్థానాలను బీసీలకే కేటాయించాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా రాష్ట్రంలోని అఖిలపక్ష నేతలు సామాజిక న్యాయం దిశగా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి ప్రస్తుతం రాజ్యసభకు మొత్తం 7 మంది ప్రాతినిధ్యం వహిస్తుండగా, వారిలో కేవలం ఇద్దరే బీసీలు ఉన్నారని పేర్కొన్నారు. బీసీ జనాభా శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటే కనీసం నలుగురు రాజ్యసభ సభ్యులు బీసీ వర్గానికి చెందినవారై ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న రెండు స్థానాలను బీసీలకు కేటాయిస్తే సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపినట్లవుతుందని తెలిపారు.

అలాగే రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్యను బట్టి మంత్రి వర్గ పరిమితి 18గా ఉండగా ప్రస్తుతం 16 మంది మంత్రులు ఉన్నారని, మరో ఇద్దరికి అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయని గుర్తుచేశారు. త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో మిగిలిన రెండు పదవులను కూడా బీసీలకే కేటాయించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కోరారు. బీసీ జనాభా దామాషాను అనుసరించి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సముచిత నిర్ణయం తీసుకోవాలని, సామాజిక న్యాయం ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పొలాస నరేందర్ స్పష్టం చేసారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల (Co -Ed) సిరిసిల్లలో ఘనంగా ఫేర్వెల్ డే

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే): ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎశీ -జుఎ) సిరిసిల్ల లో గురువారం జరిగిన ఫేర్వెల్ డే కార్యక్రమం లో భాగం గా విద్యార్థి ని విద్యార్థులు ఆటపాటల తో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాని కి విశిష్ట అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని , ఆత్మబలాన్ని పెంచుకొని పట్టుదలతో ఆత్మ విశ్వాసం తో మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు తెలిపారు. ఫిబ్రవరిలో జరిగే పరీక్షల లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు కళాశాల కు మంచి పేరు తేవాలని కోరారు. ఇతర కళాశాల నుండి వచ్చిన ప్రిన్సిపాల్‌లు,వారి యొక్క ఉపన్యాసాలను ఇచ్చి విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**